# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 14 సెప్టెంబర్ 2023


## ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా ధ్యేయం

**పులివెందుల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వేములలో బుధవారం ఎంపీ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను ఆయన పలకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను ఎంపీ స్వీకరించారు. పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్క రించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైకాపా హయాంలోనే ఎటువంటి సిఫార్సు లు లేకుండా పథకాలు అందుతున్నాయని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ బయపురెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 13ప్రభాతవార్త:**



విజిలెన్స్ అధికారులు, కడప, సుండుపల్లి రెవన్యూ అధికారులు, టి. సుండుపల్లి పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణరెడ్డి సంయు క్తంగా బుధవారం మధ్యాహ్నం రాయచోటి-రాజంపేట రోడ్డులో జంగంపల్లి దగ్గరలో వాహనాల తనిఖీ చేస్తుండగా రాజంపేట వైపు నుండి వస్తున్న ఎపి02 టివి 1286 నెంబర్ గల టాటా సుమో వాహనంను దాసరి సురేష్ (33) 1702 కేజీల చౌక బియ్యంను 37 బస్తాలలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ మేరకు చౌకబియ్యంను, టాటా సుమోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

# రైతుల పక్షిపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్

### ముఖ్యమంత్రి వ్యవసాయ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి వ్యవసాయ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం రైల్వేకోడూరు పట్టణంలోని ఎంపి డిఒ కార్యాలయంలో వ్యవసాయ సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆర్‌బికెల ద్వారా రైతులకు మరిన్ని సదుపాయాలు కలుగు తున్నాయని ప్రతిరైతు వారు వేస్తున్న పంటలకు ప్రతి ఎంతో చక్కటి సలహాలను సిబ్బంది అందజేస్తున్నదని, ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, పలురకాల వ్యవసాయ సలహాలు, సూచనలు అందజేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను పండిస్తున్నారని, ప్రతిరైతు చక్కటి లాభాల బాటన పయనించే మెళు కువలను సంబంధిత ఆర్‌బికె సిబ్బంది అందజేస్తున్నారని అన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కోసం అందిస్తున్న సేవలు అత్యంత అమూల్యమని, ఇప్పటికే బొప్పాయ, అరటి, మామిడి పలు రకాల రైతులకు సబ్సిడీలను అందజేసి ముఖ్యంగా పంటలకు వచ్చే చీడపీడలు అరికట్టేందుకు ఆర్‌బికెలను ఏర్పాటు చేయడం అత్యంత గొప్పవిషయ మని, నష్టపోయిన పంట రైతులకు పలురకాల సబ్సిడీ, ఇన్‌పుట్ సబ్సిడీ, పథకా లను అమలు చేసి దేశచరిత్రలో ముఖ్యమంత్రి రైతుల అభినవ ముఖ్య మంత్రిగా కొని యాడబడుతున్నారని అన్నారు. కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ సంచాలకులు చంద్రనాయక్, రైల్వేకోడూరు ఎడి కవిత, వ్యవసాయాధికారి సుధాకర్, ఉద్యాన సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వండి

### తాడేపల్లి నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలెక్టర్లకు ఆదేశం






కడప సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా, ప్రత్యేక ప్రధాన్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి నుండి "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన వీసీ కి.. కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ లు హాజరయ్యారు. సీఎం విసి ముగిసిన అనంతరం.. ఆయన అందించిన మార్గదర్శ్యాల మేరకు... వైద్యాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంబందిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్‌రామరాజు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సెప్టెంబర్ 30 తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 15వ తేదీ నుంచి వాలం టీర్లు ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లు పంపిణీ చేయాలన్నారు. 16వ తేదీ నుంచి ఏఎన్ఎంలు, సిహెచ్వోలు ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారిని వైద్య శిబిరాలకు పంపించా లన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని వైద్య అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవం తం చేయా లన్నారు. వైద్యులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ క్యాంపు నందు ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు, ఇద్దరు మెడి కల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నందు పాల్గొనడం జరుగు తుం దన్నారు. వైద్యులు రోగులను ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేసేటప్పుడు పేషెంట్ యొక్క వివరాలు ఆరోగ్యశ్రీ యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, సర్పంచ్ ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించి భాగస్వామ్యం చేయాలన్నారు. క్యాంపు నిర్వహించే గ్రామాలలో ఒక రోజు ముందే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదనంగా వైద్య సిబ్బంది కోసం.. నర్సింగ్ కళాశాలల విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలని డిఎంహెచ్ ఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**25న జిల్లాస్థాయి పైలెట్‌క్యాంప్**

ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి.. జిల్లా స్థాయి పైలట్ క్యాంపును ఈనెల 25వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య, అంగన్వాడీ, విద్యాశాఖ, పంచాయతీరాజ్ తదితర అనుబంధ శాఖల అధికారులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డా. నాగరాజు, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

### ఎస్ఇబి రాష్ట్ర జాయింట్ కమిషనర్ టి.నాగలక్ష్మీ

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**



మాదకద్రవ్యాల వాడకం జీవితాన్ని సర్వనాశనం చేస్తుందని, వాటి జోలికి వెళ్లవద్దని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రాష్ట్ర జాయింట్ కమిషనర్ టి.నాగలక్ష్మీ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల బారిన పడితే జీవితం ఎలా నాశనమవుతుందో అవగాహన కల్పించేందుకు స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునేందుకు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలన్నారు. చెడు సహవాసాలకు రాంగ్‌ట్రాక్‌లో పడి మత్తుకు బానిసలైతే కోరి ప్రాణం మీదకు తెచ్చుకున్నట్లేనన్నారు. మాదకద్రవ్యాలు ఒక్కసారి అలవాటు పడితే దానినుంచి బయటకు రావడం ఆశామాషి కాదన్నారు. అందుకే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారన్నారు. మంచిమార్గంలో వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని హితవు పలికారు. ఈ మేరకు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా ఎస్ఇబి సూపరింటెండెంట్ ఇ.శ్రీనివాసులు, ఎఇఎస్ ఎం.రవి, ఎస్ఐ షేక్ ఇస్మాయిల్, అన్నమాచార్య పిజి కాలేజ్ ప్రిన్సిపల్ సమతా తదితరులు పాల్గొన్నారు.

# నాటి వార్త నేడు నిజం

## పబ్బాపురం భూ రిజిస్ట్రేషన్ స్కాంపై సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**

పాపం పండింది... ఇష్టమొచ్చినట్లు ఇతరుల భూములు కోట్ల రూపాయల ముడుపులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో అవినీతి అధికారిపై వేటు పడింది. నాడు 'వార్త' వెలుగులోకి తీసుకువచ్చిన పబ్బాపురం భూముల అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో కడప రూరల్ సబ్‌రి జిస్ట్రార్ శ్యామలాదేవిని సస్పెన్షన్ చేస్తూ రాష్ట్ర కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రార్-2 రామలక్ష్మిని క్రిస్టియన్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వివరాల్లోకి వెళితే వార్త దినపత్రికలో ఈ యేడాది ఏప్రిల్ 19న 'భూ రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్, 50 కోట్ల విలువైన భూములకు నకిలీ పత్రాలు, లబోదిబోమంటున్న అసలు పట్టాదారులు, కడపజిల్లాలో శోత్రియం భూముల కుంభకోణం' శీర్షికన వార్త కథనం వెలువడింది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో 1బిలో రికార్డులు లేకుండానే సబ్‌రిజిస్ట్రేషన్ చేశారు. రింగ్‌రోడ్డు పక్కనే భూములు ఉన్నట్లు 1బిలో స్పష్టంగా ఉన్నా ప్లాట్ల కింద కాకుండా ఎకరా చొప్పున విలువ కట్టి రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండిపడేలా చేశారు. ఈ వ్యవహారంపై అసలు బాధితులు నాటి కడప రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డికి, రాష్ట్ర కమిషనర్ రామక్రిష్ణకు ఫిర్యాదు కూడా చేశారు. వార్త కథనంపై స్పందించిన కడపజిల్లా కలెక్టర్ విజయరామరాజు విచారణకు ఆదేశించారు. అలాగే రాష్ట్ర కమిషనర్ రామక్రిష్ణ కూడా విచారణ ఉత్తర్వులను జారీ చేశారు. వార్త కథనం అనంతరం పబ్బాపురం భూములపై రైతుల ఫిర్యాదును కడప డిఐజి శివరాం నాడు కమిషనర్‌కు సమాచారం అందించారు. కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ శ్యామలాదేవి అక్రమాలపై రాష్ట్ర కమిషనర్ విచారణ అధికారిగా అడిషనల్ ఐజి ఉదయ్‌భాస్కర్‌ను నియమించారు. ఉదయ్‌భాస్కర్ కూడా విచారణ నివేదికను రాష్ట్ర కమిషనర్‌కు పంపారు. అనంతరం కడపజిల్లా కలెక్టర్ ఆదేశాలతో రిజిస్ట్రేషన్ శాఖలో ఆడిట్ అధికారులు కూడా సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా రిజి స్ట్రార్‌కు, కలెక్టర్‌కు పంపారు. ఆ తర్వాత కూడా కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం లో నిబంధనలకు విరుద్ధంగా పలు అక్రమాలు జరిగినట్లు తెలిసింది. ఈనేపథ్యం లోనే రాష్ట్ర కమిషనర్ శ్యామలాదేవిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్‌పైనా సస్పెన్షన్ వేటు


'భూ'రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్!

50 కోట్ల విలువైన భూములకు నకిలీ పత్రాలు

లబోదిబోమంటున్న అసలు పట్టాదారులు

కడపజిల్లాలో శోత్రియం భూముల కుంభకోణం

'భూ'రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్!

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి రిలే దీక్షలు



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు నియోజక వర్గం టిడిపి ఇన్చార్జ్ డాక్టర్. జి. వి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి కార్యాలయం ఆవరణలో బుధ వారం నిరసన దీక్షలు చేపట్టారు. దీక్షలు చేపట్టిన వారిలో ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బాబుల్ రెడ్డి, పెద్ద శెట్టిపల్లె సర్పంచ్ మధుసూదన్, కొరదాల వెంకట కృష్ణారెడ్డి, నాగు రామాంజనేయరెడ్డి, చిన్నమిద్దె సుబ్బ రాయుడు ఉన్నారు. కేవలం టిడిపి ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేని సీఎం జగన్ చంద్ర బాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వీరికి మద్దతుగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయ భాస్కర్ రెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజక వర్గం అబ్జర్వర్ ఎల్వీ ప్రసాద్ , రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తి యార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి నల్లబోతుల నాగరాజు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శులు సుంకర వేణు గోపాల్, తాటిశ్రీనివాసుల యాదవ్, పర్లపాడు సొరెడ్డి, కూలూరు శ్రీని వాసులు రెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండలం రైతు అధ్యక్షుడు ఎద్దుల రామాం జనేయులు రెడ్డి, బోడెల మల్లికార్జున్ రెడ్డి, బోడేల కృష్ణారెడ్డి, గురజాల రామ కృష్ణారెడ్డి, ఇంజెటి నాగయ్య, సుర సుర శ్రీనివాసులు 9వవార్డు కరీముల్లా, పదో వార్డ్, పల్లా అంజిబాబు 28 వార్డు లక్ష్మీదేవి, 40 వార్డు లక్ష్మీదేవి టిడిపి నాయ కులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై కేసులు

### దీక్షల్లో కన్నీరు పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ




బద్వేలు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

రాజకీయంగా చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక జగన్మో హన్ రెడ్డి విక్రమ చేసిన బనాయించారని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పిలుపుమేరకు బద్వేల్లో నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలకు లింగారెడ్డి, విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును అక్రమ అరెస్టుతో ఆనందంపొందుతున్నారు. 30 సంవత్సరాల ప్రజాసేవ కోసం అహ ర్నిశలు పాటుపడిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. కక్షలతో ఏ ఒక్కరిని ఏమి చేయని చంద్రబాబుపై ఇంత కక్షకట్టుకొని అక్రమ కేసులు పెడతారా అని మండిపడ్డారు. ఆ కుటుం బం రోడ్డుమీద కన్నీరు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది మంచిది కాదని రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ చంద్రబాబు కుటుంబాన్ని రోడ్డున పడే విధంగా చేయడానికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కుట్ర ను ప్రజల గమనిస్తున్నారన్నారు. మాట్లాడుతూ విజయమ్మ కన్నీరు పెట్టుకున్నారు. ఏ ఒక్కరికి ఆయన చేయని చంద్రబాబు లాంటి నాయకుడిని ఈరోజు కక్షతో ఎన్ని ఇబ్బంది పెడు తున్నారు అందరు గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్తారని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా ప్రజలు పరిశీలిస్తున్నారని ఎన్నికల్లో బుద్ధి చెప్పి తీరుతారన్నారు. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపినంత మాత్రాన చంద్రబాబు నేరస్థుడు కాదని పేర్కొన్నారు. నేటి నుంచి దీక్షలు బద్వేల్లో చేపట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ దీక్షలో వెంగల్ రెడ్డి, సత్యానారాయణ రాజు, కొంకల రాంబాబు, రమణ, హసన్, శివమ్మ, ఝాన్సీ, ఆదిలక్ష్మి, జహంగీర్ భాష పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే వీఆర్వో ఆంజనేయులు హత్య



**రాయచోటి,సప్టంబర్13,ప్రభాత వార్త:**

వివాహేతర సంబందానికి అడ్డు వస్తున్నాడనే నెపంతో ఎలాగైనా తన భర్త ఆంజనేయులు నాయుడును చంపాలనే ఉద్దేశ్యంతోనే ఒక పథకం ప్రకారం ప్రియుడు చిన్నపరెడ్డితో పాటు అతని స్నేహితుడు సురేంద్రరెడ్డి తో కలసి అతి భయానకంగా నరకయాతన పెట్టి భర్తను హత్య చేసి కిరాతకురాలిగా నందిని లను కటకటాల పాలు చేశాలు. అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీసులు రాయచోటి డియస్‌పీ తెలిపిన వివరాల మేరకు రాయచోటి పట్టణం ప్రకాశ్ నగర్ పాపిరెడ్డి కోళ్లపారం దగ్గర నివాసం ఉంటున్న విఆర్వ్ ఆంజనేయులు నాయుడు అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం అందరికి విదితమే గానీ మృతుని మొకం పై ఉన్న గాయాలు తల్లిదండ్రులకు అనుమానాలకు దారి తీశాయి. గత కొంత కాలంగా మృతుని భార్య నందిని ప్రవర్తన పై పలు అనుమానాలు ఉన్నాయని పోలీసులకు వారు తెలియజేశారు దాంతో పోలీసులు అనుమానాస్పద మృతి క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు భార్య నందినీ వాడుతున్న సెల్ పోన్ అధారంగా పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టడంతో అసలు నిజాలు తెలిశాయన్నారు. రాయచోటి మండల గొర్లముదివేడు గ్రామానికి చెందిన చిన్నప రెడ్డితో గత కొంత కాలంగా అక్రమ సంబందం పెట్టుకుందన్నారు. భార్య ప్రవర్తన పై అనుమానంతో మృతుడు ఆంజనేయులు నాయుడు మార్చుకోవాలని సలు మార్లు మందలించినప్పటికీ ఆమె ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకపోవడంతో వారి మద్య రోజు గర్షణ పడుతుండే వారన్నరు. భార్య నందినీని తన ప్రియుడు చిన్నపరెడ్డితో తన భర్త తనను వేధిస్తున్నాడని ఇబ్బంది పెడుతున్నాడని ఎలాగైనా చంపి మన మిద్దరం సుఖంగా గడపాలని చర్చించు కోవడం జరిగిందన్నారు. దీనికి అతను కూడా సరే అనడంతో అనుకున్న పథకం ప్రకారం శనివారం రాత్రి బోజన సమయం తరువాత మజ్జిగలో నిద్ర మాత్రలు కలిపి భర్తకు త్రాగించడం జరిగింది. అర్ధరాత్రి తరువాత ప్రియుడికి పోన్ చేసి ఇంటి దగ్గరకు రప్పించి మృతుని ఆంజనేయులు నాయుడు బెడ్ రూంనే చిన్నప రెడ్డి అతని స్నేహితుడు సురేం ద్రా రెడ్డి భార్య నందిని కలసి చిత్ర హింసలు పెట్టి ఆంజనేయులు నాయుడును హతమార్చడం జరిగిందని డియస్‌పి మహబుబ్ బాషా తెలిపారు. సురేంద్ర రెడ్డి కూడా చిన్నప్పరెడ్డికి దగ్గర బందువులు,వీరు రాయచోటి మండలం వల్లూరు వాండ్లపల్లె కు చెందిన వారన్నారు. వీరిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచి రిమండ్‌కు పంపిస్తున్నట్లు డియస్పీ తెలిపారు.


క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి....4లో

## వాహనాల త్రైమాసిక ట్యాక్స్‌ను తగ్గించాలి

### – జీవో నంబర్ 31ని రద్దు చేయాలి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



వైసీపీ ప్రభుత్వం జీవో నంబరు 31 ప్రవేశపెట్టి వాహనాల త్రైమాసిక ట్యాక్స్‌ను 25 నుంచి 30శాతం పెంచడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ డ్రైవర్ల విభాగం నగర అధ్యక్షుడు హబీబ్ విమర్శించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పొరుగు రాష్ట్రాల్లో కూడా ఎక్కడా లేనంతగా ఏపీలో ట్యాక్స్‌లు పెంచడం అన్యాయమన్నారు. ఇప్పటికే టోల్ రేట్స్ పెంచారు. పెట్రోలు, డీజిల్ పెంచారని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. మీడియా సమావేశంలో కార్మిక నాయకులు బాబు, సొహైల్, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బాషా, మహమ్మద్ రఫీ, బాల కృష్ణారెడ్డి, నరసారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా ఉద్యోగ కల్పన చేయడం తప్పా

### – టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



కడప టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ 2014లో చంద్రబాబునాయుడు సీఎం అయ్యాక నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా 2015లో సి మెన్స్ సంస్థ డిజైన్ టెక్ సంస్థతో ఒప్పందం చేసుకొని రాష్ట్ర వాటా కింద 10శాతం నిధులు మిగిలిన 90శాతం సిమెన్స్ సంస్థ చెల్లిం చేలా ఒప్పందం చేసుకొని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయ డం జరిగింది. దీనికనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరు కేంద్రాల్లో ఎక్స లెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేసుకొని 36 స్కిల్ డెవ లప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి వారికి ట్రైనింగ్‌తో పాటు అవసరమైన సాఫ్ట్ వేర్ హార్డ్‌వేర్‌లను కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సెంటర్‌లో నాలుగు సంవత్స రాలలో 2.13 లక్షల నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ దానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ హార్డ్‌వేర్ కేంద్రాల్లో ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించుకోకుండా నేటి నిరుద్యోగ యువతకు ఓసం చేస్తూ వారికి స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇవ్వకుండా రాష్ట్ర యువతకు మంచి చేసిన నాయకునిపై బురదజల్లే కార్యక్రమం చేపడుతు దానిలో అవినీతి జరిగిందని ఊహాజనితంగా అరెస్టు చేయ డం ఎంత దుర్మార్గమని ఇది ప్రజలం దరూ గమనించాలని కోరారు. కార్యక్రమంలో 15, 5, 47 22వ డివిజన్ ఇన్ ఛార్జి కొండా సుబ్బయ్య, బండి జయశంకర్, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదోని దస్తగిరి పాల్గొన్నారు.

## అభిషేక్‌రెడ్డిని సన్మానించిన ముక్కా సాయివికాస్‌రెడ్డి

చిట్వేలి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త



ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైలపల్లె గ్రామానికి ముద్దా అభిషేక్‌రెడ్డి(లెఫ్టినెంట్ కల్నల్)ని సిడిఎస్ అత్యంత పురస్కారం అందుకున్న సంద ర్భంగా బుధవారం మైలపల్లెలో తన నివాసంలో అభిషేక్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు తండ్రి ముద్దా రవికుమార్‌రెడ్డి, తల్లి రాధికారెడ్డి దంపతులను సాయి వికాస్‌రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి మాట్లాడుతూ 2 తెలుగు రాష్ట్రాల్లో సిడిఎస్‌కు ఏకైక వ్యక్తిగా ముద్దా అభిషేక్‌రెడ్డి ఎన్నికవ్వడం మండల వాసులకు ఎంతో గర్వకారణం అన్నారు. అభిషేక్‌రెడ్డి పురస్కారం అందుకున్న నేపథ్యంలో పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దా తిరుమలరెడ్డి, ముద్దా లక్ష్మీకర్‌రెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, ముక్కావారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, సాలవ రమణరాజు, శివారెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయసూత్రాలకు విరుద్ధంగా చంద్రబాబు ఆరెస్టు: కోమరా వెంకటనరసయ్య

ఒంటిమిట్టసెప్టెంబర్13ప్రభాతవార్త:



న్యాయసూత్రాలకు విరుద్ధంగా మాజీ ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు ను ఆరెస్టు చేసినట్లు రాష్ట మాజీ డైరక్టర్ కోమరా వెంకటసరసయ్య తెలిపారు. చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని బుధవారం స్దానిక కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా కోమరా వెంకట సరసయ్య కోదండరామాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్బంగా ఆయన మట్లాడుతూ చంద్రబాబును ఆరెస్టు చేయడం దుర్మార్గం అన్నరు. ముఖ్యమంత్రి కళ్ళలో ఆనందం చూడడానికే ఆదికారులు చంద్రబాబు ను ఆరెస్టు చేశారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు హరి నాథ్‌రెడ్డి, వినోద్‌రెడ్డి,రమణ,శివారెడ్డి,రంతూల్లా పాల్గోన్నారు.

## 15న డయల్ యువర్ డిఎం

మైదుకూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

సెప్టెంబర్ 15వ తేదీ డైల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మైదుకూరు ఏపిఎస్ ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. కావున ప్రజలు ఆర్టీసీ డ్రైవర్ ద్వారా గాని కండక్టర్ ద్వారా గాని బస్సుల యొక్క నాణ్యత విధానముపై నేరుగా డిపో మేనేజర్‌తో మాట్లాడే కార్యక్రమమే డయల్ యువర్ డిఎం కార్యక్రమము. సమస్యలు ఎదురైన ప్రయాణికులు ఎవరైనా 99592 25781 ఈ నెంబర్కు ఫోన్ చేసి మాట్లాడవలసినదిగా కోరారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ దర్గాలో ప్రార్థనలు

దువ్వూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

పాత దువ్వూరులో వెలసిన శ్రీమక్కేషావల్లీ దర్గాలో మాజీ సీఎం, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ ముస్లిం సోదరులు ప్రార్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా కేసులు ఇరికించి అరెస్టు చేశారని ఆయన ఎటువంటి తప్పు చేయలేదన్నారు. ఆయన విడుదల కోరుతూ మైనార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఇస్మాయిల్‌షా, షరీఫ్, షకీలా, బాషా మొహిద్దీన్‌లు ప్రార్తనలు చేశారు.

## నూతన పింఛన్లు పంపిణీ : ఎంపిపి

బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె సచివాలయం 3లోబుధవారం సర్పం చ్ రామయ్య, ఆధ్వర్యంలో నూతన పింఛన్లను మండల అధ్యక్షులు, చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు ,సోమిరెడ్డి పల్లె సచివా లయం 2, లో,18,కి, సచివాలయం, 1, లో25 మందికి పింఛన్లు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త వారికి కూడా మంజూరు చేసి పింఛన్లలబ్ధిదారులకు మొత్తం2750, రూపాయలు డబ్బులు వారి చేతికి అందించడం జరిగింది,రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాలలో 28,లక్షల 26 వేల మందికి పైగా కొత్త పింఛన్లను వివిధ రకాల పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీలకతీతంగా ఆన్లైన్ చేసుకున్న ప్రతి అరులైన లబ్ది దారునికి అందించాలని ఆదేశాలు ఇచ్చారని అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం మండలానికి మొత్తం 300, పింఛన్లు 14 సచివాలయంలో మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు,అందులో భాగంగానే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ప్రభాకర్‌రావు, రా మజ్యోతివైఎస్‌ఆర్సిపి నాయకులు పాల రామి రెడ్డి, సచివాలయం కన్వీనర్లు, జోగయ్య నాగార్జున నాయుడు గురవయ్య నారాయణ యాదవ్, వార్డు సభ్యులు, నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

## ఎర్రచందనం పాత నేరస్తులకు కౌన్సెలింగ్

బద్వేల్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఎర్రచందనం అక్రమంగా రవాణా చేసి ముద్దాయిలుగా ఉన్న పాత నేరస్థులకు డిఎస్పి వంశీధర్ గౌడ్ కౌన్సిలింగ్ ఇచ్చారు. బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్లో బుధవారం పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని కలసపాడు , పోరు మామిళ్ల, కాసినాయన మండలం బద్వేలు పట్టణం ప్రాంతం బద్వేలు రూరల్ ప్రాంతా లైన గోపవరం మండలం బద్వేల్ మండలం, అట్లూరు మండలం బి కోడూరు మండలాల్లో ఎవరైతే ఎర్రచందనం కేసులలో ముద్దాయిలుగా ఉన్నారో వాళ్లం దరికీ ఎర్రచందనం కేసుల్లో ఉన్నవారు వాటి జోలికి వెళ్లకుండా ఉండా లని వారిని డీఎస్పీ వంశీధర్ గౌడ్ హెచ్చరించడం జరిగింది. పాత ఎర్రచం దనం కేసులలో ముద్దాయిలుగా ఉన్న వారిపైన సత్ప్రవర్తనతో మెలగాలని తెలియ జేశారు. ఎవరైనా ఎర్రచందనం విషయాల్లో ప్రమేయం ఉన్నట్లయితే వారిపైన కూడా నిఘా గట్టిగా ఉన్నదని, వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం బద్వేల్ పట్టణ సిఐ, రూరల్ సిఐ ,పోరుమామిళ్ల సిఐ అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్సైలు పాల్గొనడం జరిగింది.

## మేము సైతం బాబుకు తోడుగా నిరాహారదీక్ష

మైదుకూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మైదు కూరులోని ప్రొద్దుటూరు రోడ్డులో గల 10వ వార్డు టిడిపి ఇన్చార్జి రాధాకృష్ణ ఇంటి ఆవరణం నందు మేము సైతం బాబుకు తోడుగా అని నిరాహారధిక్ష చేపట్టారు, ఈ దీక్షలో పట్టణ ఉపాధ్యక్షుడు ధనపాల జగన్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గ మని ఇది జగన్ పతనానికి కారణమన్నారు, ప్రజలల్లో టీడీపీకి ఆదరణ పెరుగుతుందని దానిని జిర్ణించుకోలేని జగన్ ఈలాంటి అడ్డధారులు తొక్కుతున్నరన్నారు. నీతి, నిజాయితీ గల మానాయకుడి పైన ఎన్నికేసులు పెట్టిన ఏమికావాని అన్నారు. జగన్ ఆదికారాన్ని అడ్డంపెట్టుకొని మా నాయకున్ని అరెస్ట్ చేయడం అతని దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనపాల జగన్, పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ఆకుల కృష్ణయ్య, మేకల బాబు, ఇరగంరెడ్డి కృష్ణారెడ్డి, పాలమాబు, సలీం బాషా,రాకెట్ రఫీ,పెద్దయ్య, 10వ వార్డు కౌన్సిలర్ కటారి వీరన్న, మిల్లు శ్రీనివాసులు, షేక్ నూర్, (ఐటీడీపి) పట్టణ ఉపాధ్యక్షుడు వై. లక్ష్మీనారాయణ, చిన్న సుబ్బారెడ్డి, శ్రీను ఎస్ఎస్సి సెల్ అధ్యక్షుడు, యూనిట్ ఇన్చార్జి కిషోర్, ప్రభాకర్ సి పుల్లారెడ్డి, షరీఫ్, లక్ష్మీనారాయణ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి మరియు రాయప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

చాపాడు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



అర్హత ప్రామాణికంగా ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎన్ఓబాయ పల్లె పంచాయతీ సచివాలయ పరిధి లోని తూర్పు, పడమర అనంతపురం గ్రామాలలో గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలలో భాగంగా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. మండల వ్యాప్తంగా కొత్తగా 560 పెన్షన్లు మంజూరైనట్లు అధికారులు తెలి పారు. సచివాలయ పరిధిలోనికొత్త పెన్షన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మయ్య, మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, అన్నవరం రామ్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకట రమణారెడ్డి, తహసీల్దార్ సుభాని, ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, ఈ ఓపి ఆర్ ది,రాధాకృష్ణ వేణి, ఏపీఓ పద్మారాణి, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 15న జగనన్నకు చెబుదాం కార్యక్రమం

మైదుకూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మైదుకూరు మున్సిపాలిటీ వమండల స్థాయిలో సెప్టెంబర్ 15వ తేదీ ఉదయం 8 గంటలకు కలెక్టర్ విజయరామరాజు ఆధ్వర్యంలో మైదుకూరు మండల పరిషత్ కార్యాలయము నందు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి అర్జీ రూపంలో ఇవ్వవలసినదిగా కోరారు.

## శ్రీఅగస్తేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఆలయంలో బుధవారం మాస శివరాత్రి మహాపర్వ దినము కనుక తెల్లవారు జామున నుండి స్వామి వారికి రుద్ర అభిషేకములు అమ్మవారికి కుంకు మార్చనలు ఉదయం ఏడు గంటలకు గణపతి నవగ్రహ రుద్ర హెూమములు తదనంతరం సాయంత్రం స్వామీ వారికి అమ్మవార్లకు ఆర్జిత కళ్యాన కార్యక్రమములు ఘనంగా జరిగినవి.అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామ్ రెడ్డి పాలక మండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## పంట నమోదు పక్కాగా నిర్వహించాలి

గోపవరం,సెప్టంబర్ 13 ప్రభాతవార్త;



పంట నమోదు కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఎఓ అరవింద నాయక్ అన్నారు.మండలంలోని రాచాయిపేట రైతు బరోసా కేంద్ర పరిది లోని పోలంలో బుదవారం పంట నమోదును పరిశీలించారు. అనంతరం రైతు బరోసా కేద్రాన్ని కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ లోపల పంట నమోదును పూర్తిచేయాలన్నారు.30వ తేదీకి సామాజిక తనికీకి సిద్దంగా ఉండాలన్నారు.అదే విదంగా వ్యవసాయానికి సంబందించిన పలు అంశాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో కడప డిడిఏ రమణారెడ్డి,ఆర్‌బికే మిత్ర ఫణీంద్రలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ బహూకరణ

బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



బ్రహ్మంగారిమఠం మండలం లో మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో స్పోర్ట్స్ డ్రెస్సులను 20 మంది విద్యార్థులకు కపిల్ చిట్స్ రాయలసీమ జోన్ మేనేజింగ్ డైరెక్టర్ బాలభయపురెడ్డి వితరణ చేశారని పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి అన్నారు. 2023సం.లో పదవ తరగతిలో ఫస్ట్, సెకండ్ సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వనున్నట్లు దాత తెలిపారు. కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ 2 వెంకటేశ్వర్లు,, శివ మోహన్‌రెడ్డి, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ఆర్.పాపయ్య, గురయ్య, సుధాకర్, పిటి విజయవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న జగన్ సర్కార్

### – కడప జనసేన పార్టీ ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:




జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సస్యలు పరిష్కారం కోసం పాటు పడుతున్నారని కడప జనసేన పార్టీ ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ అన్నారు. జగన్ ప్రభుత్వం ప్రజా వ్యతతిరేక విధానాలను అవలంభి స్తోందని విమర్శించారు. ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాన్ని ప్రశ్ని స్తున్న పవన్‌ను రాష్ట్ర మంత్రులు విమర్శించడంపై మండిపడ్డారు. జగన్ పాలనలో చట్టాలు అపహాస్యంపాలు అవుతున్నాయన్నారు. భవిష్యత్తు తరాల వారికి ఉపయోగపడే నేతను ఎన్నుకోవాలనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని సూచిం చారు. బుధవారం కడప జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కడప జనసేన పార్టీ ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ అహంకార దోరణి తేటతెల్లమవుతుందన్నారు. పీఏసీ సమావేశానికి వస్తుంటే జనసేన అధినేతను అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని మండిపడ్డారు. వ్యవస్థలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పండ్రా రంజిత్‌కుమార్, మాలె శివ, పత్తి విష్ణు, శేషు రాయల్, చార్లెస్, గౌస్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్ పాల్గొన్నారు.

## టిడిపి ప్రభంజనాన్ని చూసి ఓర్వలేకే చంద్రబాబుపై అక్రమ కేసులు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధానాలతో విసిగెత్తిన ప్రజలు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడుకు బ్రహ్మరథం పడు తున్న నేపథ్యంలో అది చూసి ఓర్వలేక రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చంద్రబాబు బెయిల్‌పై విడుదల కావాలని జగన్‌కు మంచి బుద్ధి ప్రసాదిం చాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని మొక్కుకునేందుకు ప్రొద్దుటూరు నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టినట్లు టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రొద్దుటూరు లోని తన నివాసం నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం రాష్ట్రంలో టిడిపి ప్రభంజనాన్ని తట్టుకోలేక సీఎం జగన్ టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణను ఇచ్చి ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అవినీతి చేశాడన్న ఆరోపణలతో అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు బెయిల్ పై విడుదల కావాలని తిరుమల యాత్ర చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి వీర శివారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్ల బోతుల నాగరాజు బీసీ నాయకులు తాటి శ్రీనివాస్ యాదవ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రకాష్‌నగర్‌లో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ప్రకాష్ నగర్ లో నోచుకోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి నాలుగుకోట్ల రూపాయల సొంత నిధులను వెచ్చించి పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. బుధవారం శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకాష్ నగర్ వాసులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను ప్రజల కోసమే తక్షణమే తన సొంత నిధులతో పుష్కరిస్తున్నామని, కాలనీవాసులు జరిగే అభివృద్ధి పనులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి కృష్ణ బలిజ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంభం వెంకటేశ్వర్లు మరియు వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వైవీయూ వార్షిక పరీక్షలలో సంస్కరణలు

### ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడి

వైవీయూ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



యోగి వేమన విశ్వవిద్యాలయం వార్షిక పరీక్షల్లో సంస్కరణలు అమలు చేస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన తన చాంబర్లో కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్ రఘునాథ రెడ్డి, రెడ్డి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వరరెడ్డి, అన్ని విభాగాల అధిపతులతో కలిసి బేటి అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు ఒకే చోట నిర్వహించడం కాకుండా, ఆయా శాఖలలో నిర్వహించేలా వికేంద్రీకరణ దిశగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇకపై ప్రతి డిపార్ట్మెంట్ వారి శాఖలోనే పరీక్షలు నిర్వహించాలన్నారు. సరికొత్త విధానంలో క్వశ్చన్ పేపర్ మేనేజ్మెంట్ సిస్టం అమలు చేస్తున్నామన్నారు. ప్రశ్నాపత్రము ఆన్లైన్లో సంబంధిత హెడ్లకు కొన్ని నిమిషాల ముందు అందుతుందని వాటిని ప్రింట్ చేసి విద్యార్థులకు అందించాల్సి ఉంటుందన్నారు. పరీక్షలు పూర్తి అయిన వారం లోపే ఫలితాలు ఇచ్చేలా మూల్యాంకనం చేయాల్సి ఉంటుదన్నారు. పరీక్షల ప్రారంభం నుంచి ఫలితాలు ప్రకటించే వరకు రెగ్యులర్ అధ్యాపకులు ఎవ్వరు సెలవు తీసుకోకూడదని స్పష్టం చేశారు. క్వశ్చన్ పేపర్ మేనేజ్మెంట్ సిస్టం గురించి ఆచార్య యన్. ఈశ్వర్ రెడ్డి అవగాహన కల్పించారు. సమావేశంలో అన్ని శాఖల అధిపతులు పాల్గొన్నారు.

## మండలస్థాయి సమస్యలు స్థానికంగా పరిష్కారం : కలెక్టర్

రాజుపాలెం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



మండల స్థాయిలోనే.. గ్రామీణ ప్రజల సమస్యలకు సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. బుధవారం రాజుపాలెం మండల ఎంపీ డీవో కార్యాలయ ఆవరణంలో మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణేష్ కుమార్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామ సమ స్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు సమర్పించిన అర్జీలకు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజుపాలెం మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం ఎక్సలెన్స్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

కడప సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా.. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము పర్యాటకశాఖ ద్వారా ప్రకటించే ఎక్సలెన్స్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైఎస్ఆర్ జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎస్. మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు మరియు పర్యాటక రంగంలో విశిష్ట సేవలు అందించిన వారికి గుర్తింపుగా వీటిని ప్రధానం చేస్తారన్నారు. ఏపీ టూరిజం వెబ్సైట్ నుంచి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసిన దరఖాస్తులను అనుబంధ ప్రతులతో జతచేసి ఈ నెల 19వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు స్వయంగా కానీ, పోస్టు ద్వారా కానీ విజయవాడ ఆటోనగర్ లోని స్టాలిన్ కార్పొరేట్ 5వ అంతస్తులో ఉన్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్ర కార్యాలయముకు చేరే విధంగా పంపాలన్నారు. అర్హత సరైన ప్రమాణాలు కలిగిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అవార్డులు సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం రోజున నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో అందజేస్తారని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశారు.

## డ్రామా, రీల్‌మేకింగ్ పోటీలకు ఎంపికలు

కడప సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కడప వారు, మరియు ఉన్నత విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి డ్రామా మరియు రీల్ మేకింగ్ పోటీలు, కళాశాల విద్యార్థులకు ఈ రోజు ఆర్ట్స్ కళాశాల నందు కమిటీ వారి అధ్వరియంలో రాష్ట్ర స్థాయీ పోటి కోసం జిల్లా స్థాయీ సెలెక్షన్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమములో కళాశాల ప్రినిపాల్ రవీంద్రనాథ్, రెడ్ రిబ్బన్ కోఆర్డినేటర్ నాగరాజు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్ వైద్య శాఖా సిబ్బంది నిర్వహించారు, డ్రామా పోటిల విజేతలను ప్రకటించడం జరిగింది. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయి పోటీ లకు హాజరు కావలసి ఉంటుంది. ప్రధమ బహుమతి ఆర్ట్స్ కళాశాల మరియు రెండవ బహుమతి వివేకానంద మహిళా కళాశాల, తృతీయా బహుమతి మహిళా కళాశాల రావడం జరిగింది.

రీల్ మేకింగ్ పోటిల విజేతలు లో ప్రధమ బహుమతి వై. యస్. ఆర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ రెండవ బహుమతి వివేకానంద మహిళా కళాశాల, తృతీయా బహుమతి ఆర్ట్స్ కళాశాల రావడం జరిగింది. విజేతలందరికీ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో (క్యాష్ ప్రైజ్) వారి సొంత ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. ముఖ్య అతిధి కళాశాల ప్రినిపాల్ మద్దడుచు అవగాహనలో ప్రతిఒక విద్యార్థి బాధ్యత వహించి జాగ్రతలు పాటిస్తే రహిత సమాజాన్ని నిర్మించవచ్చుని తెలిపారు చివరగా ఈ కార్యక్రమము లో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ, ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్ మాట్లాడుతూ నియంత్రణలో వైద్య శాఖా వివిధ రకాలైన నియంత్రణ కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలియజేసారు, ఈ కార్యక్రమా నికి డిస్ట్రిక్ట్ సుపెర్వైజార్, పి. వి. ప్రసాద్, ప్రోగ్రాం అసిస్టెంట్ సాదిక్, పాల్గొని విజయవంతం

## ప్రాణాలర్పించైనా ఎస్సీవర్గీకరణ సాధిస్తాం

### బాబు అక్రమ అరెస్టుకు అండగా నిలబడతాం..ఎమ్మార్పీఎస్

పెద్దమండ్యం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



అణగారినవర్గాల నాయకుడు మహాజన నేత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు బుధవారం పెద్దమండ్యం మండలంలోని తాసీల్దార్ కార్యలయం ఎదుట మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మడల అద్యక్ష్యుదు అంజి, మహజన సోషలిస్ట్ పార్టీ అద్యక్ష్యుదు పిటిఎం వెంకటప్ప ఆద్వర్యంలో వచ్చే చట్టసభలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని రిలే నిరాహార దీక్ష చేశారు. ముఖ్యఅతిధిగా జిల్లా ఉపాద్యక్షుడు వెంకటప్ప పాల్గొ న్నారు. ఇప్పటి కేబిజెపి ప్రభుత్వం ఆలస్యం చేసిందని ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించకుంటే బిజెపీని భూస్థాపితం చేస్తామన్నారు. ప్రాణాలు అర్పించైనా ఎస్సీ వర్గీకరణ, చట్టబద్ధత సాధించి తీరుతా మని హెచ్చరించారు. నారా చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ రాజకీయ దురుద్దేశంతో జరిగి నదిగా భావించి టిడిపికి అండగా ఉంటా మన్నారు. కార్యక్రమంలో టిసదుం వెంకటప్ప, రామాంజి, జిల్లా నాయకులు రాములమ్మ, కదిరప్ప, ప్రసాద్, మస్తాన్, గంగులయ్య. ఉత్తన్న, చెంచులమ్మ, రమణమ్మ, రమణ పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం చెన్నమ రాజుపల్లె సమీపంలోని మంజునాథ కాలనీలో వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బుధవారం ఉదయం ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బుధవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వరికూటి ఓబుల రెడ్డి, స్థలదాత రామాంజనేయరెడ్డి, విగ్రహ దాత బాల సుబ్బారెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి, సభ్యులు పాలగిరి లక్ష్మీరెడ్డి, పట్నం సునీల్ కుమార్, నాగరాజా రెడ్డి, సుబ్బారెడ్డి, గోపిరెడ్డి వెంకటరామిరెడ్డి, శివ, నాగభూషణం, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో అత్యుత్తమం డిసిసి బ్యాంక్

వైవీయూ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



జాతీయ స్థాయిలో అన్ని జిల్లాల బ్యాంకుల పనితీరు ఆధారంగా ముఖ్యంగా అప్పుల అభివృద్ధి , వసూళ్లు, మూలధనం, మొదలగు అన్ని రకాల ఆధారంగా ప్రతి సంవత్సరం అత్యుత్తమ బ్యాంక్ ను ఎంపిక చేసి అవార్డ్ ఇవ్వడం జరుగుతుంది. 2021-22 సంవత్సరానికి కడప డీసీసీ బ్యాంక్ అత్యుత్తమ బ్యాంక్ గా ఎన్నిక అయింది. ఈ అవార్డ్ సెప్టెంబర్ 26 న జైపూర్ లో కడప డీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి కడప డీసీసీ బ్యాంక్ సీఈఓ సంయుక్తంగా తీసుకోవడం జరుగుతుంది. 30 సంవత్సరాలుగా నష్టాలలో ఉన్న కడప డీసీసీ బ్యాంక్ లాభాల బాట బాట లోకి రావడమే కాకుండా జాతీయ స్థాయిలో అత్యుత్తమ బ్యాంక్‌గా ఎన్నిక కావడం తో వివిధ వర్గాల నుండి చైర్ పర్సన్ కి అభినందలు తెలియ చేస్తున్నారు. ఈ సందర్భంగా కడప డీసీసీ బ్యాంక్ అధికారులు మల్లేల ఝాన్సీరాణిను సత్కరించారు

## ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ గేట్ మీటింగ్

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రభుత్వ పరంగా జీవో నం 96 ద్వారా ప్రభుత్వ గుర్తింపు వచ్చిన సందర్భంగా బుధవారం కడప డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించారు. గుర్తింపునకు కృషి చేసిన ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర్‌రావుకు, జనరల్ సెక్రటరీ జీవీ నరసయ్యకు, ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షులు బొప్పరాజుకు, ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు గుర్తింపునిచ్చి జీవో ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు, దన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ అధ్య క్షులు కె.కె. కుమార్, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ నాగసుబ్బారెడ్డి, జిల్లా సెక్ర టరీ రామమూర్తి, జిల్లా నాయకుడు చిన్నయ్య ప్రసంగించారు. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాదుల్లా, నగర కార్యదర్శి మద్దిలేటి, ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, రీజియన్ నాయకులు శ్రీను, గణేష్‌సింగ్, డిపో చీఫ్ వైస్ ప్రెసిడెంట్ హుసేన్, సెక్రటరీ బాలవెంకటేష్, కోశాధికారి శ్రీని వాసులు ఒడ్డి, గ్యారేజీ సెక్రటరీ నరసారెడ్డి, డిపో నాయకులు సురేష్, వెంకట సుబ్బయ్య, ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అశేష ప్రజాధరణతో ముగిసిన పల్లెబాట

తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధవారం అశేష ప్రజాధరణతో పల్లె బాట కార్యక్రమం ముగిసింది. సర్పంచ్ నీలూ మైనుద్దీన్, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం సందడిగా జరిగింది. తంబళ్లపల్లె మండలం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేస్తున్న కృషిని స్థానిక ప్రజలు ప్రశంసల వర్షం కుపిపించారు. గతంలో తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రానికి గ్రహం పట్టగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చొరవతో మల్లయ్యకొండకు రోడ్లు, పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్, సింగల్ విండో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణతో పాటు పలు అభివృద్ధి పనులతో మోక్షం లభించినట్లు ప్రజా ప్రతినిధులు కొనియాడారు. ఈ సందర్భంగా సుమారు రూ.50లక్షల నిధులతో చేపడుతున్న మెగా డ్రైనేజీ పనులకు సర్పంచ్ నీలూఫర్ ప్రారంభించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు, ఏపీఎం గంగాదర్, ఏపీవో అంజనప్ప, ఏఈలు అశోక్, హరినాథ్, శేషు, సుజాత, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే నిరాహారదీక్ష



తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ సాధన కోసం తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తరతరాలుగా అన్ని రంగాల్లో వెనకబడిన మాదిగ జాతికి న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చి మాట తప్పిందని భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు గ్రామ స్థాయి నుంచి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వర్గీకరణ సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భాస్కర్, ఎం.ఎస్.పి.ఇన్‌ఛార్జి వేట మల్లికార్జున, కురబలకోట రమణ, మారప్ప, బ్రహ్మయ్య, చిన్నప్ప, గోపిదిన్నె మల్లికార్జున, అంజనప్ప, హరిబాబు, రమణప్ప, బాబు పాల్గొన్నారు.

## ఘనంగా కలికిరిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కలికిరి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు కలికిరి మండలం ముస్లిం మైనార్టీ జేఏసీ అధ్యక్షుడు హనీఫ్, కలికిరి పంచాయతీ వార్డు మెంబర్ వేంపల్లె ఖాదర్ బాషా, కలికిరి ఎంపీటీసీ బోగేష్, కలికిరి మండల వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, కలికిరి మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్ గుట్టపాలెం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, వైసీపీ నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున, వైసీపీ కార్యకర్తలు జోహర్, ఇస్తిమక్ అహ్మద్, సుబహాన్, కలికిరి మండల వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ భానుప్రకాష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రచయిత జ్ఞాపకార్థం ఆసుపత్రికి వీల్‌ఛైర్ వితరణ

కలికిరి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



మండలంలోని కొటాల గ్రామానికి చెందిన ప్రముఖ యువ రచయిత జరుగుమల్లి వీరయ్య జ్ఞాపకార్థం పత్తేగడ పంచాయతీ వైసీపీ యువ నాయకులు వాసునూరు వెంకటపతి బుధవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా కలికిరి పద్మావతి ఆసుపత్రి డాక్టర్ శివయోగి సోమశేఖర్‌కు వీల్‌ఛైర్ వితరణగా అందించారు. కార్యక్రమంలో బాలకృష్ణ, గంగాధర్, రమణ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిట ప్రాణరక్ష

– స్పెషల్ ఆఫీసర్ సందప్ప

తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిరుపేద రోగుల పాలిట ప్రాణరక్షణగా నిలవడం ఖాయమని మండల ప్రత్యేక అధికారి జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అధికారులతో సమీక్ష జరిపారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ముందస్తుగా రోగులను గుర్తించి కార్యక్రమం రోజున పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలన్నారు. రోగులకు కార్పొరేట్ వైద్యం అందించడానికి వైద్య నిపుణులు హాజరవుతారని, కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఇతర అధికార బృందం ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతానికి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, మెడికల్ ఆఫీసర్ మునికుమార్, ఆర్ఐ రవి, మండలంలోని వైద్య సిబ్బంది, కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి టీడీపీ రిలే నిరాహార దీక్షలు

పులివెందుల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :

తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గురువారం నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెదేపా శ్రేణులు తెలిపారు. పులివెందులలోని తెదేపా కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేయనున్నట్లు తెలిపారు. గురువారం సింహాద్రిపురం మండల నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొంటారన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే రాయితీపై ఉలవులు

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

రైతుల సంక్షేమం కోసమే 80శాతం రాయితీపై ఉలవులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని బొమ్మనచెర్వు ఆర్‌బికే కేంద్రం నందు రూరల్ మండల రైతులకు సబ్సిడీపై ఉలవులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె మండలానికి 373క్వింటాళ్ళ విత్తనాలు కేటాయించారన్నారు. ఇప్పటి వరకు 1642మంది రైతులు విత్తనం కొరకు రిజిస్టేషన్ చేసుకొన్నారన్నారు. సాధారణంగా పదికిలోల ఉలవుల బస్తా పూర్తి ధర రూ.1008లు ఉండగా సబ్సిడీపై రైతులకు రూ.216లకే పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. సబ్సిడీపై పనిముట్లను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా కల్పించడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డమ్మ, ఏడి దీక్షాకుమారి, ఏఓ నాగప్రసాద్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ దండు కరుణాకర్‌రెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ కత్తిరాజు, వైఎస్ఆర్ సిపి నాయకులు ఎంపిటిసిలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టుపై టిడిపి నాయకులు పూజలు

మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అక్రమ అరెస్టుపై రూరల్ మండలం కనమలో గంగమ్మ ఆలయంలో టిడిపి నాయకులు పూజలు నిర్వహించారు. చంద్రబాబునాయుడుకు త్వరగా బెయిల్ రావాలని టిడిపి నాయకులు దొమ్మలపాటి యశ్వీరాజ్, దొమ్మలపాటి చాణిక్యతేజ్‌లు అమ్మవారికి పూజలు చేశారు. మండల ప్రధాన కార్యదర్శి కత్తి లక్ష్మన్న ఆధ్వర్యంలో అమ్మవారికి 101కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ భవానిప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. త్వరలోనే విడుదల చేయాలన డిమాండ్ చేశారు.

## కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్



మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని మున్సిపల్ వర్కర్క్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్‌కుమార్ తెలిపారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికసంఖ్యను పెంచాలన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహించిన కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. 35వార్డుల్లో సుమారు 2లక్షల మంది జనాభా ఉన్నారని, రోజు 50వేల మంది బయట ప్రాంతాల నుంచి వచ్చి వెలుతుంటారని దీని వల్ల శానిటేషన్ ఎక్కువ అవుతుందన్నారు. కార్మికుల సంఖ్య పెంచాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోతోందన్నారు. కార్మికులు తక్కువగా ఉండడం వల్ల పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు భారంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాగరాజు, నాయకులు వృద్విరాజ్, శేఖర్, రేణుక, శ్రీరాములు, అనురాధా, సాగర్, రెడ్డమ్మ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు వృద్ధాశ్రంలో వృద్ధురాలు మృతి

మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని కోళ్ళబైలు గ్రామ పంచాయితీ అమ్మచెరువుమిట్టనందు గల వెలుగు వృద్ధాశ్రంలో ఆశ్రయం పొందుతున్న ఎస్.రషీదాబీ(98) అనే వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. ఈమె మృతదేహానికి వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి, వెలుగు కన్వీనర్ బాగ్యలక్ష్మి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడేళ్ళుగా రషీదాబీ వెలుగు వృద్ధాశ్రంలో ఆశ్రయం పొందుతోందన్నారు. వయస్సు మీదపడడంతో మృతి చెందిందన్నారు. స్వగ్రామైన బురకాయలకోటకు మృతదేహాన్ని తరలించి వారి కుటుంసభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు.

## శ్రీక్రిష్ణ ఆలయంలో ఉచితంగా వెండికిరీటం

మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్ గోవర్ధన్‌గిరిలో వెలసియున్న శ్రీక్రిష్ణ ఆలయంలో స్వామివారికి వెండి కిరిటాన్ని ఉచితంగా అందజేశారు. పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీ అక్షయహోటల్ ఎదురుగా ఉన్నటువంటి మురళి ఫిజియోథెరఫి ఆసుపత్రి వైద్యులు మురళి శ్రీక్రిష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని స్వామివారికి వెండి కిరిటాన్ని అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారికి వెండి కిరిటాన్ని అందించిన వారి కుటుంబసభ్యులు శ్రీక్రిష్ణ పరమార్థుని ఆశీస్సులు ఎల్లవేలలా ఉండాలని తెలిపారు.

## ఉలవుల పంపిణీకి సిద్ధం : ఆర్బీకే ఛైర్మెన్

కురబలకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

వేరుశెనగ పంటకు ప్రత్యామ్నాయంగా రైతులకు 80శాతం రాయితీపై ఉలవులు పంపిణీ చేయనున్నట్లు ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఆర్‌బికేల్లో ఉలువులు పంపిణీకి సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ముందుగా సచివాలయాల్లో రైతులు పేర్లును నమోదు చేసుకొన్నవారికి రాయితీపై ఉలవులు పంపిణీ చేస్తామన్నారు. సోమ, మంగళ వారాల్ల ఉలవులును పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని ఆర్బీకేల్లో ఉలవులను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. మండలానికి 420 క్వింటాళ్ళు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.

## అట్టహాసంగా మదనపల్లె మండల స్కూల్‌గేమ్స్‌పోటీలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్‌బాట్‌మెంటన్, టెన్నికాయిట్ పోటీలు జరిగాయి. ఈ క్రీడలను ప్రదానోపాధ్యాయులు హృషికేష్‌రెడ్డిచే ప్రారంభించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికి ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు. మండల స్కూల్‌గేమ్స్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారుల నియోజకవర్గ స్థాయిలో పాల్గొంటారని మండల కోఆర్డినేటర్ శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ, ఉపాధ్యాయులు నాగరాజు, నరేష్, భద్రి, అన్సార్, సుధాకర్, కమలేష్, లత, ఇస్మాయిల్‌లు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో వాలీబాల్ పోటీలు



రామసముద్రం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

మండలంలోని ఉలపాడు పంచాయితీ దిన్నిపల్లె గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి ఎస్‌టిఐఫ్ స్కూల్‌గేమ్స్ పెడరేషన్‌చే వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అండర్–14 జూనియర్ బాలబాలికలకు, అండర్–17 బాలబాలికలకు ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా ప్రిన్సిపాల్ ఎం.మునుస్వామినాయక్, జడ్పిహైస్కూల్ హెచ్‌ఎం చిట్టిబాబులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠవాల పిఈటిలు, పీడిలు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

ఎస్ఐ చంద్రశేఖర్

రామసముద్రం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలో నిర్వహించబోయే వినాయకచవితి పండుగను సాంప్రదాయ పద్ధతిలో భక్తిభావంతో నిర్వహించుకోవాలని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండగ సందర్భంగా ఏర్పాటు చేయబోచే మండపాల నిర్వహణకు సంబందించి ఊరేగింపులపై సూచనలు, సలహాలు ఇచ్చారు. నిర్వాహకులు మండపం ఏర్పాటుకు ముందుగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. మండపం ఏర్పాటు చేసే స్థలాన్ని ముందుగా పోలీసు, రెవెన్యూ అధికారులు సందర్శించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు. మండపాల ఏర్పాటులో డిజే లాంటి ప్రదర్శనలు నిషేదమని, నిర్వాహకులు తప్పనిసరిగా తమశాఖ నుంచి మైక్ పర్మిషన్ తీసుకోవాలని, నిమజ్జనం కూడా ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు చేపట్టాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా నిర్వాహకులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న ధ్యేయం

కురబలకోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని మండల అధ్యక్షులు దస్తగిరిసాబ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతన ఫించన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేశారనితెలిపారు. ఇదివరకే అర్హులుగా ఉండి తప్పిన వారికి ఈ ధపాలో మండలంలోని 420మందికి కొత్త ఫించన్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. వైస్ ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నింటిని తూచా తప్పకుండా నెరవేర్చుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయనకు రుణ పడి ఉండాలన్నారు. సంక్షేమమే ధ్యేయంగా పార్టీని కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందని మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి అన్నారు. నూతన పించన్లును లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బైసాని జ్యోతి, వైస్ ఎంపిపి భూదేవి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఎంపిటిసిలు ఆనందరెడ్డి, గోపాలక్రిష్ణ, ఎరసానుల్లా, దూదేకలసంఘం నాయకులు రహీంసాబ్, ఉపసర్పంచ్ రజని,ఎంపిడిఓ దిలీప్‌కుమార్, గ్రామ సెక్రటరీలు శేషగిరికుమార్, చంద్రకళ పాల్గొన్నారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కలికిరి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



కలికిరి ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలోఎంపీడీవో గంగయ్య, ఏపీవో సుజాత, కలికిరి మండలం వైసీపీ యువ నాయకులు వేంపల్లె బావాజీ, వేంపల్లె ఫయాజ్, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీయస్ రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

రిలే దీక్షలకు జనసేనపార్టీ, సీపీఐ సంఘీభావం మద్దతు

పీలేరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్తః



మహాజననేత ఎమ్మార్పీయస్ , ఎంఎస్‌పీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణమాదిగ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్టుపార్టీ (ఎంఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకె. విశ్వనాథ మాదిగ సూచనల మేరకు షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కొరకై రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు నియోజకవర్గ కేంద్రమైన పీలేరు తహశీల్దారు కార్యాలయం ముందు ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి రాజు మాదిగ హాజరై దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈదీక్షా శిబిరానికి జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ రాందాస్ చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ రామ్ శ్రీనివాస్, పీలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి బెజవాడ దినేష్, మదనపల్లె మండల అధ్యక్షులు గ్రానైట్‌బాబులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఉద్యమాల పులిబిడ్డ మాన్యశ్రీ మందకష్ణ మాదిగ ఈరాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఉద్యమాలలో మహోన్నతమైన వ్యక్తి అని షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైన డిమాండు అని వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఈనెలలో జరిగే పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టడానికి ఆమోదం తెలపాలన్నారు. మా జనసేన పార్టీ అధిష్టానం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీయస్ దీక్ష శిబిరాలకు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, సాంబశిత, వంగిమళ్ల రంగారెడ్డి, శ్రీనివాసులు, ఎమ్మార్పీయస్ దీక్ష శిబిరానికి సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు.

## చవితిని ప్రశాంతంగా జరుపుకోండి

పీలేరు, సెప్టెంబరు 13 ప్రబాతవార్తః



వినాయకచవితిని సామరస్యంగా ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా జరుపుకోవాలని పీలేరు పోలీసు వలయాధికారి మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో వినాయకచవితిని పురస్కరించుకుని నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయకుని ప్రతిమలను ఏర్పాటుచేసిన తరువాత మూడు రోజులు లోపల నిమజ్జనంకు వరుసక్రమంలో తీసుకుపోవాలని ఇందుకు ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ట్రాక్టర్లుకు వరుస సంఖ్యలు కేటాయిస్తారని ఆమేరకు ఊరేగింపులో పాల్గొనాల్సి ఉంటుందని సూచించారు. ఊరేగింపులో కోడిగుడ్లు, రంగులు విసురుకోవడం ఉండరాదని, అలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో పీలేరు సర్పంచి హబీబ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, సభ్యులు శ్రీధర్,వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## వినాయక పండగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

– సురేష్‌కుమార్



కలికిరి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

వాల్మీకిపురం సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి పండగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వాల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలికిరి పోలీసు స్టేషన్ ఆవరణలో వినాయకచవితి పండగ సందర్భంగా కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విగ్రహాల పెట్టే వారు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాల వద్ద డీజేలు పెట్టి ప్రజలకు ఇబ్బందులు పెట్టవద్దని హెచ్చరించారు. విగ్రహాల వద్ద మహిళలను ఇబ్బంది పెట్టడం, విగ్రహాల వద్ద అసాంఘిక కార్యక్రమాలు చేపడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో పోలీసులకు సమాచారం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం ఎస్సై కృష్ణమూర్తి, కలికిరి ఏఎస్సై మధుసూధనాచారిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో 108 డ్రైవర్ మృతి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గం పశుసంవర్ధకశాఖ పశువుల 108 వాహన డ్రైవర్ నరసింహులు(30) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉద్యోగ నిర్వహణలో భాగంగా బుధవారం ద్విచక్ర వాహనంలో తన సొంత గ్రామం సత్యసాయి జిల్లా తనకల్లు మండలం ముండ్లపల్లికి బయలుదేరి వెళ్లి వచ్చేవాడు. తంబళ్లపల్లెకు తన ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. బాలసముద్రం గ్రామానికి సమీపంలో తన ద్విచక్ర వాహనం జేసీ వాహనాన్ని తప్పించబోయి పక్కనే ఉన్న డివైడర్ను బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో నర్సింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. నరసింహులుకు భార్యతో పాటు ఇరువురు పిల్లలు. కుటుంబ సభ్యులున్నారు. నరసింహులు మృతితో ఇక మాకు దిక్కు ఎవరని కుటుంబ సభ్యులు రోధించడంతో పలువురు కంట తడి పెట్టించింది. ప్రభుత్వం నిరుపేద నరసింహులు కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు తీరు అప్రజాస్వామికం

సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు

పీలేరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్తః



మాజీ సీఎం తెదేపా జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడును స్కిల్ డెవలప్‌మెంటు కేసులో సీఐడీ అరెస్టు చేసిన తీరు పూర్తిగా అప్రజాస్వామికం ప్రజాస్వామ్య పరిరక్షణకు బలమైన ప్రజా ఉద్యమం రావాల్సిన అవసరం ఉందని ఈఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. చంద్రబాబునాయుడును అరెస్టు చేసిన తీరును ఖండిస్తూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాల నేతలు, ప్రజా ఉద్యమాలపై పోలీసుల అణచివేత చర్యలను నిరసిస్తూ బుధవారం పీలేరు సీపీఐ కార్యాలయంలో సీపీఐ ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంఘాలు నాయకులను ప్రతిపక్ష పార్టీల నేతలను అక్రమంగా అరెస్టు చేయటాన్ని ఖండించారు. ఛలో అసెంబ్లీకి పిలుపునిస్తే నాయకులను బస్టాండు, రైల్వేస్టేషన్‌లోనే అడ్డుకుంటున్నారని గహ నిర్బంధాలు, నిత్యకత్యమైయ్యాయని విమర్శించారు. ఏ సంఘానికైనా, ఏరాజకీయ పార్టీకైనా నిరసన తెలిపే హక్కు ఉందని ఆయన స్పష్టం చేశారు. అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమమే చేయకూడదనటం పాలకుల నిరంకుశత్వానికి నిదర్శనమని రామకష్ణ విమర్శించారు. తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బాబురెడ్డి మాట్లాడుతూ కక్ష సాధింపులే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందని ఆరోపించారు. తప్పు చేస్తే ఏసీబీ, విజిలెన్సు, సీఐడీతో విచారణ చేయించవచ్చని కానీ దురుద్దేశంతో అక్రమ అరెస్టులకు పాల్పడటం ఘోరమని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టులపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టడం, రాజ్యాంగ హక్కులను కాలరాయటమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక వ్యక్తికో పార్టీకో చెందిన విషయం కాదని ప్రజాస్వామ్యానికి వచ్చిన ముప్పుగా గుర్తించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్వి సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే ఆలోచన చేస్తున్నారని ప్రజలు, కార్మికులు, రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సభలు సమావేశాలు ఆందోళనలు చేయకూడదని పోలీసుల చేత అణచివేయడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. నిరసనలు తెలిపే హక్కు పౌరులకు రాజ్యాంగం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాలరాసే హక్కును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి పోలీసులకు ఎవరు ఇచ్చారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడానికి ప్రతి పౌరుడు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్, వంగిమళ్ల రంగారెడ్డి, శ్రీనివాసులు, జనసేన పార్టీ నాయకులు పవన్, తెదేపా నాయకులు రమణారెడ్డి, జాండ్ల బాబ్జిరెడ్డి, జయచంద్రారెడ్డి, మహబూబ్ షరీఫ్,హేమంతకుమార్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, నాగేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**దువ్వూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టింది. వారి అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలు, గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే గ్రామంలో కొత్తగా వచ్చిన పింఛన్ల డబ్బులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని మంచిగా పరిపాలిస్తున్నారన్నారు. పేదల కోసం అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, విద్యాదీవన, వసతి దీవెన వంటి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతుల కోసం రైతు బరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారని రైతులకు కావాల్సిన అన్ని వసతులు ఉన్నాయన్నారు. పలువురు ప్రజలు సమస్యలు తెలపగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, వీరమోహన్, ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ రమాకుమారి, ఏవో అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అవినీతిపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే



**రామసముద్రం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలం మాలేనత్తం గ్రామ పంచాయితీలో ఎమ్మెల్యే నవాజ్‌బాషాచే ఉలవులు, కొత్త పించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అవినీతికి పాల్పడినందుకే రిమాండ్‌కు వెళ్ళారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో బాగా అవినీతి జరిగిందని ఎద్దేవా చేశారు. దళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా సంక్షేమ పథకాల నిధులు మళ్ళించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి శ్రీనివాసరావు, మండల ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, జిల్లా ఈసి మెంబర్ కొండూరు క్రిష్టారెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, నందరెడ్డి, ఆనంద్, గంగాధర్‌నాయుడు, రాధారెడ్డి, తిమ్మయ్య, రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, శివ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మ బంధువు చింతల

## రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

**పీలేరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేద ప్రజల ఆత్మ బంధువని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ రవి నాయక్, జడ్పీటీసీ నిర్మల ఆనంద్, సర్పంచిలు గంగులమ్మ, మునిభాస్కర్‌లతో కలిసి కేకు కట్‌చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చింతలవారిపల్లె పంచాయతీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో శ్రీచౌడేశ్వరి వద్దాశ్రమంలో అన్నదానం చేశారు. కేకు కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న ఆదర్శ నాయకుడు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అని కొనియాడారు. పదవిలో ఉన్నా లేకపోయినా నిత్యం నియోజకవర్గంలో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో అండగా ఉండే ప్రజా ప్రతినిధి చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రవి, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్ , మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ, బీసీ సెల్ కార్యదర్శి రాయుడు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఫైరోజాబేగం, నాయకులు రవీంద్రనాథరెడ్డి, సత్య, చికెన్ మస్తాన్, సైపుల్లా, రాజేష్, శ్రీనివాసులు, ముబారక్, రమేష్, చంద్ర, షామీర్‌బాషా, అహమ్మద్‌బేగ్, చంద్రచారి, సుధాకర్, ఆనంద్, సురేష్‌కుమార్‌రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో: ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో కేకు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ గంగయ్య, ముస్లీం మైనారిటీ యువనేత వేంపల్లె బావాజీ, జిల్లా కార్యదర్శి హరి, ఈశ్వరగౌడ్, సైదు, మధు, రమేష్‌రెడ్డి, నూర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నిర్మూలనకు జగనన్న ఆరోగ్య సురక్ష

## డాక్టర్ రమేష్‌రెడ్డి

**పీలేరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**



వ్యాధుల రహిత సమాజమే లక్ష్యంగా నిర్వహించబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జయప్రదంకై ఆరోగ్య విభాగ సిబ్బంది ఇంటింటి ప్రచారం చాలా దోహదం చేస్తుందని తలపుల పీహెచ్‌సీ అధికారి రమేష్‌రెడ్డి తెలిపారు. విధి విధానాలు గూర్చి పారామెడికల్ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం పీలేరు సచివాలయం 1లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివరిస్తూ 15వ తేదీ నుంచి నిర్వహించు ఇంటింటి సర్వే కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష యొక్క శిబిరం తేదీ, వేదిక గురించి గహస్తులకు గుర్తుచేయాలన్నారు. ఆరోగ్య సమస్యలను వెలికితీసి మాసం చివరిలో జరుగు ఆరోగ్య శిబిరాలకు వారిని ఆహ్వానించి వైద్యనిపుణుల ద్వారా సంపూర్ణ చికిత్స అందిద్దామన్నారు. వ్యాధిరహితుల సమాజం ఆశించుటలో భాగంగా మనందరం గడప గడపకు వెళ్లి టోకెన్ స్లిప్స్ అందించాలని ఆరోగ్య పరీక్షలు వాటి ఆవశ్యకత గూర్చి ఇంటింటికి తెలుపుదామని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, కష్ణయ్య, కుసుమ, ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆటల పోటీలు

**దువ్వూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చల్లబసాయిపల్లె జిల్లా పరిషత్ హైస్కూలు నందు ఎస్‌టీఎఫ్ఐ సెలక్షన్ కమిటీ టోర్నమెంట్‌ను బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్, త్రోబాల్ పోటీలు నిర్వహించి నియోజకవర్గస్థాయి ఎంపికలు జరిగాయి. ఈ పోటీల్లో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ఎస్ఈఎఫ్ఐ కోఆర్డినేటర్ ప్రతాప్, సుధాకర్‌రెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్, సర్పంచ్ చంద్రకళ, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, హెచ్ఎం షేక్షావలీ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం

## – వన్‌స్టాఫ్ సెంటర్ (సఖీ) కే చోట అనేక సేవలు

**కడప లీగల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

కడప నగరం రిమ్స్ ఆవరణలో ఉన్న వన్ స్టాఫ్ సెంటర్ (సఖీ)ను సీనియర్ సివిల్ జడ్జీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రిన్సిపల్ కవిత బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన్‌స్టాఫ్ సెంటర్‌లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీసు సహాయం, మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయన్నారు. గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలల లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాప్‌లు, సైబర్ నేరాలు, వరకట్న వేధింపులు, వరకట్న మరణాలు వంటి సందర్భాలలో మహిళలు సంప్రదించవచ్చన్నారు. ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ అతారిఈ చట్టం గురించి వివరించారు. మహిళలు 181 ఉమెన్ హెల్ప్‌లైన్ 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ 100 పోలీసు హెల్ప్‌లైన్ మొదలు టోల్‌ఫ్రీ నంబరులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ అశ్వని, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదలకు వీరభద్రస్వామికి పూజలు

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



తెదేపా అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలో తెదేపా నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామి ఆలయం ముందు 101 టెంకాయలు కొట్టి స్వామి వారిని వేడుకున్నారు. ఆయన ఆరోగ్యం పట్ల కూడా పూజలు చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, అన్నమయ్య, చెంద్రాయుడు, రాజారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, నాగమల్లారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహ ప్రతిష్ఠకు అనుమతులు తప్పనిసరి

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



వినాయకచవితి పర్వదినం సందర్భంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పులివెందుల అర్బన్ సీఐ రాజు సూచించారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్, పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్‌ల ఆదేశాల మేరకు బుధవారం అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలో పట్టణ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాల వద్ద అనుమతులు లేకుండా స్పీకర్స్, సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయకూడదన్నారు. ప్రజలకు అత్యవసర అంబులెన్స్ సర్వీసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని విగ్రహాల వద్ద విద్యుత్ దీపాలంకరణ, ఊరేగింపు, నిమజ్జనాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటి తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. డ్యాన్స్ ప్రోగ్రాంలకు అనుమతులు లేవన్నారు. ప్రతిష్ఠించిన విగ్రహాలను మూడు రోజు నిమజ్జనం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించి వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

# ఘనంగా కుక్కలదొడ్డి ఉరుసు

## మొక్కులు చెల్లించుకున్న రూపానందరెడ్డి తనయుడు

**రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతమైన కుక్కలదొడ్డిలో శనివారం ఉరుసు కార్యక్రమాన్ని ప్రతియేటా నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కుక్కలదొడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జహంగీర్, బంధువుల సహకారంతో ఘనంగా ఉరుసు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి తనయుడు సాయివికాస్‌రెడ్డి ఉరుసు నందు దర్గా వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఉరుసు నిర్వాహకులు ముకా ్క సాయివికాస్‌రెడ్డిని ప్రధాన రహదారి నుండి దాదాపు ఒక కిలోమీటరు వరకు సాయివికాస్‌రెడ్డిని పూల మాలలతో ఊరేగించారు.

# చంద్రబాబును అరెస్టు చేయడం దుర్మార్గం

**వేంపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును స్కిల్ దెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బుధవారం వేంపల్లెలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ దెవలప్‌మెంట్ కేసులో సంబంధం ఉన్న అధికారులను పక్కన పెట్టి సంబంధం లేని చంద్రబాబుపై కుట్రపూరితంగా కేసులు పెట్టడం తగదన్నారు. చంద్రబాబు, లోకేష్‌లకు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్నికుట్రలు చేసినా చంద్రబాబు మచ్చలేని నాయకుడిగా బయటకు వస్తారన్నారు. జగన్ మళ్లీ గెలిస్తే రాష్ట్రం అంధకారం అవుతుందన్నారు. రాష్ట్రంలో సీఎం నియంతలాగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ నిరాహార దీక్షలో టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ నేత నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, డి.వి.సుబ్బారెడ్డి, మహమ్మద్ ఇనయతుల్లా, దక్కా రమేష్, వీరభద్ర, రామాంజనేయరెడ్డి, వెంకటయ్య, జబీబుల్లా, పాపిరెడ్డి, రెడ్డెయ్య, మదకా శ్రీనివాసులు, వేమనారాయణ, ఆదినారాయణ, బాలక్రిష్ణారెడ్డి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

## ఎంఇఒ నాగయ్య

**నందలూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**



పాఠశాల స్థాయి నుండే ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపి క్రీడా నైపున్యాలను పెంపొందించుకోవాని నందలూరు ఎంఇఒ లంకాయగారి నాగయ్య అన్నారు. బుధవారం స్థానిక నందలూరు హైస్కూల్లో జరిగిన మండలస్థాయి ఎజిఎఫ్ స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం నారపునేని శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్.కృష్ణయ్య ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్, ఖోఖో, టెన్నికాయిట్, యోగా, బ్యాడ్మింటన్ తదితర గేమ్స్‌లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గురువారం కూడా ఈ పోటీలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లె హైస్కూల్ హెచ్ఎం సి.జయలలిత కుమారి, నందలూరు హైస్కూల్ ఇన్‌ఛార్జి షేక్ రౌఫ్‌బాషా, వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వనాథ్, గౌరి, సుష్మిత, గణేష్, సునీత, సరిత, రత్న, జగన్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**వీరబల్లి, సెప్టంబర్13,ప్రభాత వార్త:**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ క్రీడీ పోటీలు బుధవారం ఉదయం అట్టహాసరంగా ప్రారంభమయ్యాయి. మండల స్థాయిలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలను ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథరెడ్డి,వైసిపి నాయకుడు గాలివీటి. వీరనాగిరెడ్డి, ఎంపీడీఓ మల్లీశ్వరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్థాయని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెతికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడపడతాయి అన్నారు. క్రీడలు స్నేహభావంతో ఆడాలని గెలుపోటములు సహజమని తెలిపారు. గెలిచిన వారు ఓడిన వారిని ప్రోత్సహించాలన్నారు. సీనియర్ నాయకుడు వీరనాగిరెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో అండర్14, అండర్17 విభాగాల్లో 9 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నిరు.మండల స్థాయిలో కబడ్డీ, కోకో, బాలీబాల్, త్రోబాల్, టెన్నికాయట్, బాల్ బ్యాడ్‌మెంటన్, షటిల్ బ్యడ్‌మెంటన్, యోగా అథ్లెటెక్స్ క్రీడా పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయిలో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. కార్యక్రమమంలో మండల వైద్యాదికారి వినయ్‌బాబు,మండల విద్యాశాఖాధికారి క్రిష్ణయ్య, విఆర్‌డియస్ సురేంద్రారెడ్డి, ప్రదానోపాధ్యాయురాలు గంగాదేవి, పాఠశాల కమిటీ చైర్మెన్ ఇర్షాద్ మండల స్థాయి స్పోర్ట్స్ కో ఆర్డి నేటర్ వేణుమాధవ్ రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు రవీద్ర రాజు, మద్‌మోహన్ రెడ్డి, ఉమాదేవి, శేఖర్, పార్వతి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు ఇఒ బదిలీ

**రైల్వేకోడూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలోని గ్రామ పంచాయతి కార్యాలయంలో ఇఒగా పనిచేస్తున్న రామసుబ్బారెడ్డి బదిలీ అయినట్లు సంబంధిత అధికారులు విలేకరులకు తెలిపారు. ఇటీవల కాలంలో పలురకాల ఆరోపణలు రావడంతో ఎట్టకేలకు జిల్లా అధికారులు ఈయనను బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈయన స్థానంలో చిట్వేలి పంచాయతి కార్యాలయంలో పనిచేస్తున్న ప్రసాద్ రైల్వేకోడూరుకు రానున్నట్లు ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

# చంద్రబాబు బెయిల్ కోసం ప్రత్యేక పూజలు చేసిన రమేష్‌కుమార్‌రెడ్డి

**రాయచోటి,సప్టంబర్13,ప్రభాత వార్త:**



వైసిపి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల నుండి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ బుధవారం సాయంత్రం రాయచోటి యండల పరధిలోని దిగువ అబ్బవరం గ్రామం కమ్మపల్లెలో గత ప్రాచీన అభయస్వర స్వామి ఆలయంలో టిడిపి రాజ oపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు మాజీ సర్పంచ్ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రవేష్ కుమార్ రెడ్డి టిటిడి పాలక మండలి సభ్యుడు ప్రసాద్ బాబు లు కలసి స్వామి వారికి 111 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం ప్రత్యుక పూజలు చేశారు.ఎన్టిఆర్ విగ్రహం దగ్గర క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద క్యాండిల్‌స వెలిగించారు.

# కడప నగరంలో ఎస్పీ విస్తృత తనిఖీలు

**కడప క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



సిద్ధార్థ కౌశల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే తనదైన మార్క్ విధి నిర్వహణలో నిమగ్న మయ్యారు. ఇందులో భాగంగా బుధవారం కడప నగరంలో ఆయన విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కడప వన్‌టౌన్, టుటౌన్, కమాండ్ కంట్రోల్ పోలీసు స్టేషన్లను ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌లో నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కమాండ్ కంట్రోల్‌లో పరిశీలించి ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌కు పలు సూచనలు చేశారు. సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్, చైల్డ్ మ్యారేజెస్, దిశా యాప్, మహిళలపై జరిగే నేరాలు, ఆన్‌లైన్ సైబర్ మోసాలు తదితర విషయాలపై సదస్సులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అంతేకాకుండా అపార్ట్‌మెంట్, దుకాణాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ నాగ రాజు, కమాండ్ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ఆరోగ్య సేవలు



**రామాపురం,సప్టంబర్13,ప్రభాత వార్త:**

ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి ప్రవేవ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ప్రజల్లో దగ్గర ఆరోగ్య సేవలో అందే విధానంగా దేశంలోనే మన రాష్ట్రం మెదటి స్థానంలో నిలిచిందని మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుదవారం జగనన ్న సురక్ష కార్యక్రమము పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అధిదిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధానంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న బడి పిల్లల కోసం అమ్మవడి విద్యార్థి దీవెన ప్రజా ఆరోగ్యం కోసం జగనన్న సురక్ష పథకం, పేద మహిళలకు జగనన్న చేయుత లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం గ్రామంలోనే విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేసిన డాక్టర్లు, ఎయన్‌యంలు ఆశా వర్కర్లు, ఆరోగ్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో జెడ్‌పీటీసీ వెంకట్రమణ, మార్కెటింగ్ కమిటీ చైర్మెన్ కే. విశ్వనాద్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సృజన, ఎంపీడీఓ హైదర్ వల్లీ, వైద్యాధికారి విజయ్ కుమార్, తాహశీల్దార్ అరవింద్ కిషోర్, సూరం వెంకటక్రిష్టారెడ్డి సర్పంచులు అయోధ్యపురం నాగభూషణ రెడ్డి, వెంకట రెడ్డి, సుబ్బయ్య, ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# కడప రైల్వే స్టేషన్ మేనేజర్‌గా శేఖర్ కుమార్

**వైవీయూ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

ఇటీవల కడప రైల్వే స్టేషన్‌లో నంద్యాల డెమో రైలు, గూడ్స్ రైలు పట్టాలు తప్పిన ఘటనలపై రైల్వే ఉన్నతాధికారులు పలువురిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. కడప రైల్వే స్టేషన్ మేనేజర్‌గా పనిచేస్తున్న డిఎస్ రెడ్డిని కర్ణాటకలోని కృషి రైల్వేస్టేషన్ ఎస్ఆర్ఎంగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గంగాయపల్లెలో పనిచేస్తున్న శేఖర్ కుమార్‌ను కడప రైల్వే స్టేషన్ ఎస్ఆర్ఎంగా బదిలీ చేశారు. అలాగే ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న రమేష్‌రెడ్డిని కర్ణాటకలోని తాంగుండి రైల్వే ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎర్రగుంట్ల ఎస్ఆర్ఎంగా పనిచేస్తున్న ఎస్. జిలానీని కడప రైల్వే ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. కడప డిప్యూటి ఎస్ఎంఆర్ గా పనిచేస్తున్న లాల్‌బాబుసింగ్‌ను గుంతకల్లు డిప్యూటి ఎస్ఎంఆర్‌గా బదిలీ చేశారు.

# పోలింగ్ బూతులు మార్చడం సబబు కాదు!

## ఎన్నికల పరిక్షణ అదికారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

**పీలేరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**



స్థానిక తహశీల్దారు కార్యాలయంలో పీలేరు నియోజకవర్గ ఎన్నికల పరిరక్షణ అధికారి ఆధ్వర్యంలో బుధవారం అన్ని పార్టీల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ, బీజేపీ, కాంగ్రెస్, జనసేన , బీఎస్‌పీ, తరఫున నియోజకవర్గ ఇన్‌చార్జిలు టీఎల్ వెంకటేష్, పులి నరేంద్రకుమార్‌రెడ్డి, బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, రాజేంద్ర, సీవి.రమణ హాజరై ఈసమావేశాన్ని బహిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన అన్ని సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలు తీసుకుని వాటని ఏమాత్రం పట్టించుకోకుండా అధికార పార్టీ నాయకులు ఈయొక్క కార్యక్రమానికి హాజరు కాకున్నా వారు ఫోన్ల ద్వారా చెప్పే మార్పులను చేర్పులను మాత్రమే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసమావేశానికి వచ్చిన ఏం ప్రయోజనమని అందుకే ఈకార్యక్రమం బహిష్కరిస్తున్నామని తెలియజేశారు. తహశీల్దారు ఆరు మండలాలలో రాజకీయ పార్టీల సమావేశంలో ఏర్పాటుచేసి వారి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నవారు ఏమాత్రం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించడం లేదన్నారు. కేవలం ఎమ్మార్వోయస్ స్క్రిప్టు అమలు చేసే విధంగా పోలింగ్ బూతుల మార్పులు ప్రతిపాదనలను ఈ సమావేశం ఈసమావేశానికి తీసుకురావడం జరిగిందన్నారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారి ఏకపక్ష దోరణి కాకుండా అన్ని రాజకీయ పార్టీల యొక్క అభిప్రాయాలు తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. ఒక్క వైకాపా తప్ప మిగతాపార్టీలన్నీ ఈకార్యక్రమాన్ని బహిష్కరించడం జరిగిందని తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.

# నేడు డయల్ యువర్ డీఎం

**బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



బద్వేలు ఏపీఎస్ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు 9959225779 నంబరుకు ఫోన్ చేయాలన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వాట్సాప్ మెసేజ్‌లు కూడా స్వీకరించడం జరుగుతుందన్నారు.

# పుల్లంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష

**పుల్లంపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త**

పుల్లంపేట ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని అధికారుల నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ శేఖర్, మనోజ్‌చంద్ర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి త్యాగరాజు, ముఖ్యఅతిథులుగా నరసింహమూర్తి, మండల స్థాయి అధికారులు తహశీల్దారు నరసింహకుమార్, ఎంపిడిఒ రఘురాం, ఎంఇఒ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి త్యాగరాజు మాట్లాడుతూ సమగ్ర నివారణ సంరక్షణ లక్ష్యాన్ని సాధించడానికి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. సీనియర్ డాక్టర శేఖర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేది నుండి ప్రతి ఇంటిని సందర్శించి పౌరుల సమాచారాన్ని సేకరించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి టోకన్లను అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో వాలంటీర్‌లు, ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు పాల్గొని సందర్శిస్తారన్నారు. అనంతరం వైద్యశిబిరం జరుగు తేది, స్థలం, సమయంను వారు తెలియజేస్తారని పేర్కొన్నారు. గ్రామ సచివాలయాల్లో విలేజ్ క్లీనిక్‌ల్లో ఈ క్యాంపులను నిర్వహిస్తారని, ఉచితంగా మందులతో పాటు అవసరమైన ఉన్నతస్థాయి వైద్యం కోసం ఏరియా జిల్లా స్థాయి నెట్‌వర్క్ ఆసుపత్రులకు పంపడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 30వ తేది నుంచి ప్రారంభమవుతుందని, మండలస్థాయిలో 2 టీములుగా విభజించబడి ఒక టీమ్‌కు తహశిల్దారు, మరో టీమ్‌కు ఎంపిడిఒ బాధ్యతలు చేపట్టి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆరోగ్య అధికారి రాజా, మండల ద్వితీయ స్థాయి అధికారులు, సచివాలయ కార్యదర్శులు, వైద్యసిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్‌లు, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఎంఎన్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు. గ్రామాల్లో టీమ్‌ల ద్వారా నిర్వహించే క్యాంపులను సచివాలయ భవనాల్లో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ నెల 30న కొమ్మనవారిపల్లె, నవంబరు 3న కొత్తపేట, అక్టోబరు 5న పివిజిపల్లె, ఎజిపల్లె, 7న జాగువారిపల్లె, 9న అప్పయ్యరాజుపేట, 11న టి.కమ్మపల్లె, రెడ్డిపల్లె, 13న అనంతంపల్లె, రంగంపల్లె, 16న తిప్పాయపల్లె, 18న వత్తలూరు, అక్టోబరు 20వ తేదిన అనంతసముద్రం సచివాలయాల్లో వైద్య క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని ప్రజలందరూ ఉచిత వైద్య క్యాంపుల్లో పాల్గొనాలని కోరారు.

# అపోహాలు లేకుండా రక్తదానం చేయండి

**వేంపల్లె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



ఎలాంటి అపోహాలు లేకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ స్వాతి సాయి అన్నారు. బుధవారం వేంపల్లెలోని 7వ సచివాలయంలో ఆయుష్మాన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హులైన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి అవసరమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆయుష్మాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం కింద లబ్ధిదారునికి నగదు రహిత సేవలు అందిస్తున్నట్లు వివరించారు. పీఎంజేఏవై కార్డు కోసం వాలంటీర్లు ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భారతి, వార్డు సభ్యులు ముత్యాల అంజి, హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసాబేగం, సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, సీహెచ్‌వో బసవయ్య, పద్మ, ఏఎన్ఎం భారతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎస్.కళ్యాణ చక్రవర్తి

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 12ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.వి.వి. ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ అయినటువంటి డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తిని ఆంధ్రప్రదేశ్ ఆప్కాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా అంకితభావంతో నిర్వస్తానని, ఈ సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మా త ండ్రి డాక్టర్ ప్రసాద్ 1978 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వైఎస్. రాజశేఖర్‌రెడ్డికి వినయ విధేయతలో పార్టీ కోసం పనిచేసేవారు, అలాగే వైఎస . జగన్‌మోహన్‌రెడ్డి వెంట వారి అడుగుజాడల్లో నడుస్తానని పార్టీ కోసం వినయ విధేయతలతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎవరైనా అంకితభావంతో పార్టీ కోసం పనిచేసే వారికి బాధ్యతలు, పదవులు వస్తాయని తెలియజేశారు. డాక్టర్ కళ్యాణ చక్రవర్తి వెంట పోరుమామిళ్ళ మాజీ వైస్ ఎంపిపి వసంతరాయులు, వైస్ ఎంపిపి చెన్ను రాజశేఖర్, చపాటి నారాయణరెడ్డి, వనిపెంట సతీష్‌లు పాల్గొన్నారు.